క్లుప్తంగా

16 మంది వలంటీర్లు రాజీనామా



రాజీనామా పత్రాలు పంచాయతీ కార్యదర్శికి అందిస్తున్న వలంటీర్లు

సీతారామపురం: మండలంలోని బాలాయపల్లి, మారంరెడ్డిపల్లి సచివాలయాల పరిధిలో 16 మంది వలంటీర్లు సోమవారం స్వచ్ఛందంగా రాజీనామా చేసి ఆ పత్రాలను పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. బాలాయపల్లి సచివాలయ పరిధిలో 9 మంది, మారంరెడ్డిపల్లి సచివాలయం పరిధిలో ఏడుగురు వలంటీర్లు రాజీనామాలు చేశారు. వలంటీర్ల వ్యవస్థను అడ్డుకున్న చంద్రబాబు తాను అధికారంలోకి వస్తే రూ.10 వేతనం ఇస్తామంటే నమ్మడానికి తామేమి టీడీపీ గొర్రెలం కాదన్నారు.

చేజర్లలో 22 మంది..

చేజర్ల: మండలంలో 22 మంది వలంటీర్లు సోమవారం రాజీనామా చేశారు. మాముడూరు, ఓబులాయపల్లి, చేజర్ల, తూర్పుపల్లి, మడపల్లి గ్రామాలకు చెందిన వలంటీర్లు రాజీనామా పత్రాలను ఎంపీడీఓకు అందజేశారు.

మేకపాటి వెంటే మా ప్రయాణం

- నంగం సర్పంచ్ నిమ్మల రమణమ్మ



వైఎస్సార్‌సీపీ నేతలతో కలిసి మాట్లాడుతున్న రమణమ్మ

సంగం: దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి మాపై నమ్మకంతో సర్పంచ్‌గా అవకాశం కల్పించి నన్ను గెలిపించారని, మేకపాటి కుటుంబం వెంటే మేము పయనిస్తామని సంగం సర్పంచ్ నిమ్మల రమణమ్మ స్పష్టం చేశారు. సోమవారం సంగంలో పార్టీ మండల కన్వీనర్ పులగం శంకర్ రెడ్డి, మాజీ కన్వీనర్ కంటాబత్తిన రఘునాథ్‌రెడ్డితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ నాకు రాజకీయ జీవితాన్ని అందించిన వైఎస్సార్‌సీపీ వెంటే ఉంటానని, రానున్న ఎన్నికల్లో విక్రమ్‌రెడ్డి విజయం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సొసైటీ చైర్మన్లు పందిళ్లపల్లి శివకుమార్ రెడ్డి, సూరి మదన్‌మోహన్‌రెడ్డి, నాయకులు కృష్ణారెడ్డి, ఆలయ చైర్మన్ శ్రీనివాసులు ఉన్నారు.

మద్యంలో మునిగి తేలిన తమ్ముళ్లు



ఆత్మకూరు జేఆర్‌పేట మెయిన్ రోడ్డులోని మద్యం దుకాణం వద్ద ఎగబడుతున్న తెలుగు తమ్ముళ్లు

ఆత్మకూరు: టీడీపీ ఆత్మకూరు అభ్యర్థిగా ఆనం రామనారాయణరెడ్డి నామినేషన్ దాఖలు సందర్భంగా తెలుగు తమ్ముళ్లు మద్యంలో మునిగి తేలిపోయారు. పలు మండలాల నుంచి జనాన్ని తరలించారు. మద్యానికి అదనంగా డబ్బులు ఇవ్వడంతో ఆత్మకూరులోని ఏ మద్యం దుకాణంలో చూసినా తెలుగు తమ్ముళ్ల తోపులాట కనిపించింది. ఒక్కో వ్యక్తికి రూ.500 చొప్పున ఇచ్చి నామినేషన్ ఊరేగింపులో పాల్గొనేలా చేశారు. అయితే వీరంతా ఊరేగింపునకు డుమ్మా కొట్టి మున్సిపల్ బస్టాండ్, జేఆర్‌పేట సమీపంలో ఉన్న మద్యం దుకాణాల వద్ద తెలుగు తమ్ముళ్లు మద్యం తాగుతూ మునిగి తేలారు.

కాకర్ల నామినేషన్‌లో మందుబాబుల చిందులు

ఉదయగిరి: టీడీపీ ఉదయగిరి అభ్యర్థి కాకర్ల సురేష్‌బాబు నామినేషన్ దాఖలు సందర్భంగా సోమవారం మందుబాబులు చిందేశారు. పట్టణంలోని పలు దుకాణాల వద్ద పచ్చపార్టీ కార్యకర్తలు మందు కోసం క్యూ కట్టారు. నియోజకవర్గంలోని వివిధ పార్టీల నుంచి వచ్చిన కార్యకర్తలకు కొంత మందికి మందుతో పాటు డబ్బులిచ్చారు. మంచి భోజనం ఏర్పాటు చేశారు. నామినేషన్ సందర్భంగా ఏబీఎం కాంపౌండ్ నుంచి పంచాయతీ బస్టాండ్ వరకు సాగిన ర్యాలీలో మందుబాబులు చిందేశారు.

26 మద్యం బాటిళ్లు స్వాధీనం

మర్రిపాడు: మండలంలోని డీసీపల్లి వద్ద 26 మద్యం బాటిళ్లను తీసుకెళ్తున్న పల్లిపాడుకు చెందిన రామదాసును ఎస్సై విశ్వనాథ్‌రెడ్డి అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి మద్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

వరికుంటపాడులో 18 బాటిళ్లు..

వరికుంటపాడు: అక్రమంగా మద్యం తరలిస్తుండగా ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని 18 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై కే తిరుపతయ్య తెలిపారు. సోమవారం తనిఖీల్లో భాగంగా వరికుంటపాడు సెంటర్‌లో ఎస్సీ కాలనీకి చెందిన నందిపోగు ఆదినారాయణ వద్ద 9 మద్యం బాటిళ్లు, తిమ్మారెడ్డిపల్లి సెంటర్ వద్ద తిమ్మారెడ్డిపల్లెకు చెందిన షేక్ కాలేషా వద్ద 9 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేశామన్నారు.

మీరు మంచి చేసి ఉంటే ప్యాకేజీ రాజకీయాలు ఎందుకు?

- ప్రజాక్షేత్రంలో బలం వైఎస్సార్‌సీపీకే
- సంగం పర్యాటకాభివృద్ధికి కృషి
- రూ.78 కోట్లతో అభివృద్ధి, మరో రూ.64 కోట్లతో ప్రణాళికలు
- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి



అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి

సంగం: మీ ప్రభుత్వ పాలనలో ప్రజలను మెప్పించే స్థాయిలో అభివృద్ధి, సంక్షేమం చేసి ఉంటే.. మీకు రాజకీయ చరిష్మా ఉండి ఉంటే ఇప్పుడు ప్యాకేజీ రాజకీయాలు చేయాల్సిన అవసరం మీకెందుకు వచ్చేదని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పరోక్షంగా టీడీపీ అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డికి చురకలు అంటించారు. ప్రజాక్షేత్రంలో వైఎస్సార్‌సీపీకి బలం ఉంది కాబట్టే.. ప్యాకేజీలతో ఓట్లు కొనాలని తాపత్రయపడుతున్నారంటూ విమర్శలు గుప్పించారు. నాయకులను కొనగలరేమో కానీ.. గుండెల నిండా నిండిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాభిమానాన్ని కొనలేరన్నారు. నిస్సిగ్గుగా ఇలా రాత్రి పూట ప్యాకేజీల ఒప్పందాలు చేయడం చూస్తే.. టీడీపీకి ఓటమి భయం టన్నుల్లో ఉందన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ప్రజాబలంతో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురుతుందని, రానున్న రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధిని రాష్ట్రానికే ఆదర్శంగా ఉండేలా చేపడుతామని ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి చెప్పారు. సోమవారం సంగంలో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల మాజీ కన్వీనర్ కంటాబత్తిన రఘునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, యువకులు ఘన స్వాగతం పలికారు. మహిళలు మంగళహారతులు, యువత కేరింతల నడుమ ఎమ్మెల్యే ప్రచారం రాత్రి పొద్దుపోయే వరకు సాగింది.

ఒక్కడిని ఎదుర్కోలేక.. మందలు మందలుగా..

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఒక్కడిని ఎదుర్కొనేందుకు చంద్రబాబు ఒక సినిమా యాక్టర్‌ను తెచ్చుకున్నాడని, సినిమా ఆడకపోవడంతో ఢిల్లీ పెద్దల కాళ్లావేళ్లా పడి పొత్తులు పెట్టుకుని వచ్చాడంటూ ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ప్రజాక్షేత్రంలో ప్రజలకు సంక్షేమాన్ని అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వెంట ప్రజలంతా ఉన్నారని, సిద్ధం, మేమంతా సిద్ధం సభలకు లక్షలాదిగా అభిమానులు, ప్రజలు తరలివస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీదే విజయమని ఇదే నిదర్శనమన్నారు.

రూ.78 కోట్లతో అభివృద్ధి పనులు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఇప్పటి వరకు సంగం పంచాయతీలో రూ.78 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని, రానున్న ఐదేళ్ల కాలంలో రూ.64 కోట్లతో అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందించామన్నారు. సంగంలో సైడ్ డ్రైన్ల నిర్మాణానికి గతంలోనే నిధులు మంజూరు చేయిస్తే.. పనులు జరగకుండా మొన్నటి వరకు మన పార్టీలోనే ఉన్న కొంత మంది నాయకులు అడ్డుకున్నారని, ఇప్పుడు వారు మన పార్టీలో లేరని ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను తప్పక పూర్తి చేస్తామని వివరించారు. గ్రామస్తులు కోరిన మేరకు ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు, ఆధ్యాత్మికతను విరాజిల్లేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రతిపాదిస్తామన్నారు. సంగంలో బస్టాండ్ నిర్మాణానికి కూడా నిధులు ఉన్నాయని, నిర్మాణం చేపట్టకుండా ఆ నాయకులు మోకాలొడ్డకుండా ఉంటే చాలన్నారు. వచ్చేది వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమేనని, కాబోయే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని, ప్రతి ఒక్కరికి సంక్షేమం కొనసాగుతూనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిమ్మల రమణమ్మ, జెడ్పీటీసీ రావుల లక్ష్మీప్రసాద్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీలు తుంగా ఇందూదర్‌రెడ్డి, దేవసహాయం, పీఏసీఎస్ అధ్యక్షుడు పందిళ్లపల్లి శివకుమార్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘ నాయకులు రమేష్, రామారావు, నాయకులు పట్టెం వేణు, భాస్కర్, అంజయ్య, బాలనాయుడు, జహంగీర్, శివ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి



గజమాలతో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న నాయకులు

కావలి: సంక్షేమ పథకాలు అందరికీ అందేలా, పల్లెల్లో గ్రామ స్థాయి, పట్టణాల్లో వార్డు స్థాయి నుంచి అభివృద్ధి జరిగేలా ప్రణాళికాబద్ధంగా ప్రజలకు ఎన్ని రకాలుగా మేలు చేయవచ్చో అన్నీ చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీర్వదిస్తూ మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని 29, 31,35, 36, 38 వార్డుల్లో సోమవారం ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడాలనే ఏకైక లక్ష్యంతో అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనతో దోపిడీ దొంగల ఆటలు కట్టించారన్నారు. దోపిడీ దొంగల ముఠా నాయకుడు చంద్రబాబు తోడేళ్లు, హైనాలు, గుంటనక్కలు, ముళ్ల పందులతో కూటమిగా ఏర్పడి ఎన్నికల్లో జగన్ ను ఓడించాలని కుతంత్రాలు చేస్తున్నారన్నారు. నిత్యం వెన్నుపోట్లు, మోసాలు, అరాచకాలకు పాల్పడే చంద్రబాబు బుద్ధి మందగించి జగన్‌ను అంతమొందించాలని కుట్రలు పన్నుతున్నాయన్నారు. విజయవాడలో జగన్‌పై జరిగిన హత్యాయత్నమే అందుకు ఉదాహరణ అని, అయితే ప్రజలు, దేవుడి ఆశీస్సులతో జగన్ క్షేమంగా ప్రాణాలతో బయట పడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, కనమర్లపూడి నారాయణ, పెనుమల్లి అశోక్, వింత ప్రభాకర్ రెడ్డి, తలపనేని ప్రభాకర్‌నాయుడు, పద్మనాభరెడ్డి, సురేష్‌రెడ్డి, చిన్న పుల్లయ్య, జయంపు రమేష్, సమాధి రవి, కరీం, అబ్రహం, సాయిలు, చిన్న, మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

50 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక



సీతారామపురం: వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీకి చెందిన కుటుంబాలు



అనుమసముద్రంపేట: పార్టీలో చేరి నాయకులతో ఎమ్మెల్యే మేకపాటి

సీతారామపురం: మండలంలోని సింగారెడ్డిపల్లిలో టీడీపీలో క్రియాశీలకంగా ఉండే యాదవ సామాజిక వర్గానికి 50 కుటుంబాలు సోమవారం దుత్తలూరులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో యువనేత మేకపాటి అభినవ్‌రెడ్డి సమక్షంలో చేరారు. సింగారెడ్డిపల్లికి చెందిన సొసైటీ అధ్యక్షుడు గోరంట్ల తిరుపాలు, సింగాల రమణయ్య, వెంకటరమేష్, వెంకటరమణ, సుధీర్‌గౌడ్ ఆధ్వర్యంలో వీరంతా చేరారు. వారికి అభినవ్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అభినవ్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న మంచిని చూసి ప్రజలకు అందజేస్తున్న పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చింతంరెడ్డి సుబ్బారెడ్డి, మాజీ జెడ్పీటీసీ దుగ్గిరెడ్డి గురవారెడ్డి, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పీసీ అల్లూరురాజు, మండల ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాయకులు పాణెం రమణయ్య, తిరుమల రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ బాలినేని మాబయ్య, తదితరులు పాల్గొన్నారు.

20 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

అనుమసముద్రంపేట: మండలంలోని గుంపర్లపాడులో టీడీపీకి చెందిన 20 కుటుంబాలు సోమవారం ఎమ్మెల్యే స్వగ్రామమైన బ్రాహ్మణపల్లిలో మేకపాటి విక్రమ్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే వారిని సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువాలు కప్పారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని, మే 13న జరిగే ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని, నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రంగారెడ్డి, సిరిగిరి వెంకటేశ్వర్లు రెడ్డి, ఎంపీటీసీ ముడి స్వాతి పాల్గొన్నారు.

చంద్రబాబు పాలనలో మీకు మేలు జరిగిందా?

- మేకపాటి రాజగోపాల్‌రెడ్డి



మాట్లాడుతున్న రాజగోపాల్‌రెడ్డి

కలిగిరి: చంద్రబాబు 14 ఏళ్లు అధికారంలో ఉండి మీకు ఏ విధమైన మేలు చేశాడు.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 5 ఏళ్లలో మీకెంత మేలు చేకూర్చారో బేరీజు వేసుకుని, రానున్న రోజుల్లో ఇంతకంటే ఎక్కువగా సంక్షేమం, అభివృద్ధి జరిగేలా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఉదయగిరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ప్రజలను కోరారు. సోమవారం మండలంలోని వీర్నకొల్లు, నాగసముద్రం పంచాయతీల్లో విజయ సంకల్ప యాత్ర నిర్వహించారు. వీర్నకొల్లులో వైఎస్సార్‌సీపీ నేత మూలి రాధా కృష్టారెడ్డి ఆధ్వర్యంలో యువకులు భారీ బైక్ ర్యాలీతో, మహిళలు హారుతులతో, పూల జల్లులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ అమలు చేసిన నవరత్నాల పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరినట్లు తెలిపారు. త్వరలో ప్రకటించనున్న మేనిఫెస్టో ప్రజలకు మరింత మేలు చేకూరేలా ఉంటుందన్నారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు చేసిన మేలు ఏ ఒక్కటీ లేదన్నారు. టీడీపీ పాలనలో దోచుకోవడం, దాచుకోవడమే పరమావధిగా ఆ పార్టీ నేతలు వ్యవహరించాన్నారు. టీడీపీ తరఫున పోటీ చేస్తున్న కాకర్ల సురేష్, నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎన్నికల తర్వాత ప్రజలకు కనిపించరన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి మీ సంక్షేమం, అభివృద్ధికి నిరంతరం కష్టపడేందుకు తనను ఎమ్మెల్యేగా, విజయసాయిరెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరారు. జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకుంటేనే రాష్ట్రంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని వివరించారు. ఈ నెల 24న తన నామినేషన్ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పాలూరు మాల్యాద్రిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ కాటం రవీంద్రరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు శ్రీనివాసులరెడ్డి, ఆదిశేషారెడ్డి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ మూలి రాఘవరెడ్డి, సర్పంచ్‌లు దేగా శ్రీనివాసులు, డమ్ము శ్రీనివాసులు, స్థానిక నాయకులు అక్కిం హజరత్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, చలమారెడ్డి, నారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



ఉద్దాల గీతిక

ఆత్మకూరురూరల్: మండలంలోని 9 జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో పదో తరగతి ఫలితాల్లో తమ ప్రతిభను చాటారు. మహిమలూరు జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన ఉద్దాల గీతిక 572 మార్కులతో మండల స్థాయిలో టాపర్‌గా నిలిచారు. కరటంపాడు, మురగళ్ల, బట్టేపాడు, అప్పారావుపాళెం, వాశిలి తదితర పాఠశాలల్లో 50 మంది విద్యార్థులు 500పైగా మార్కులు సాధించారని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

గురుకుల పాఠశాల విద్యార్థిని ప్రతిభ



పి సింధూ

అల్లూరు: పదో తరగతి ఫలితాల్లో ఆర్‌డీఆర్ కాలనీలోని గురుకుల బాలికల పాఠశాల విద్యార్థిని పి సింధూ 562 మార్కులతో మండలంలో మొదటి స్థానంలో నిలిచిందని పాఠశాల ప్రిన్సిపల్ రమణప్రసాద్ తెలిపారు. పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

ఉపాధ్యాయురాలికి సన్మానం



రాజకుమారిని సన్మానిస్తున్న గ్రామస్తులు, ఉపాధ్యాయులు, నాయకులు

ఆత్మకూరురూరల్: మండలంలోని నారంపేట ఎంపీపీ పాఠశాలలో పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన రాజకుమారిని గ్రామస్తులు, నాయకులు సహచర ఉపాధ్యాయులు సోమవారం సన్మానించారు. ఆమె సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు అల్లంపాటి సురేంద్రరెడ్డి, రామిరెడ్డి వెంకటేశ్వర్లు, చేరెడ్డి నరేంద్ర రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల శ్రీహరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి ఘన సత్కారం



ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న దృశ్యం

సోమశిల: అనంతసాగరం మండలం దేవరాయపల్లి బిట్–1 ఎంపీయూపీ పాఠశాలలో సోషల్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కొమ్మి నారాయణ సోమవారం ఉద్యోగ విరమణ చేయడంతో ఆయన్ను సహచర ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. 34 ఏళ్ల పాటు ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా సుదీర్ఘ వృత్తి నైపుణ్యతతో ఎంతో మందిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన ఘనత ఆయనదని కొనియాడారు. ఎంపీడీఓ తాజ్‌మస్రూర్, ఎంఈఓ–2 ప్రభాకర్‌రెడ్డి, హెచ్‌ఎం ఎస్.డానియల్, కుటుంబ సభ్యులు కొమ్మి నారాయణ దంపతులను ఘనంగా సత్కరించారు.

ప్రభుత్వ పాఠశాలల సత్తా



మండల టాపర్‌గా నిలిచిన బీవీ ధనుషియ

వింజమూరు(ఉదయగిరి): పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. వింజమూరు బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని బీవీ ధనూషియ 584 మార్కులు సాధించి మండలంలో టాప్ ర్యాంకర్‌గా నిలిచింది. స్థానిక రవి ప్రైవేట్ హైస్కూల్ విద్యార్థులు బి.మణికంఠ (585) పి.మన్విత (582) మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు.

ఉదయగిరిలో...

మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న 327 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 291 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఉదయగిరి జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన షేక్ సానియా (583), ఎస్.జ్యోసిక (579), ఎస్.శ్రావ్య (573) మార్కులతో మండల స్థాయి టాపర్లుగా నిలిచారు. కృష్ణంపల్లి హైస్కూల్ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. ఉదయగిరి హోలీ ఏంజెల్స్ హైస్కూల్ విద్యార్థిని సీహెచ్ శ్రావణి 580 మార్కులు సాధించి మంచి ప్రతిభ కనబరిచింది.

మిశ్రమ ఫలితాలు



డి.తేజస్విని



మహాలక్ష్మి



జశ్వంత్

దుత్తలూరు: పదో తరగతి ఫలితాల్లో దుత్తలూరు మండలంలో మిశ్రమ ఫలితాలు వచ్చాయి. మోడల్ పాఠశాల విద్యార్థిని డి.తేజస్విని (571), డి.వైష్ణవి (567), బి.నవజ్యోతి (565) మండల టాపర్లుగా నిలిచారు. నందిపాడు కేజీబీవీలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించింది. పాఠశాలకు చెందిన పి.మహాలక్ష్మి (562) మార్కులు, వై.కావేరి (545) ఆ పాఠశాల స్థాయిలో టాపర్లు సాధించారు. నందిపాడు, దుత్తలూరు వసతి గృహాల్లో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. దుత్తలూరు బీసీ బాలుర వసతి గృహ విద్యార్థి కె.జశ్వంత్ 571 మార్కులతో మండల టాపర్లలో ఒకడిగా నిలిచాడు.

87 శాతం ఉత్తీర్ణత



ఉత్పాల ప్రియ



రోషిణి

జలదంకి: మండలంలోని ఐదు జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో 87 శాతం ఉత్తీర్ణత నమోదైంది. జలదంకి జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి పి.లక్ష్మీతేజశ్రీ (590), బ్రాహ్మణక్రాక పాఠశాల విద్యార్థిని కె.ఉత్పాల ప్రియ (584), జలదంకి జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని పీఎల్ రోషిణి (580), చింతలపాళెం జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి ఎల్.లోకేష్ (573) మండల స్థాయిలో వరుస టాపర్లుగా నిలిచారు. జలదంకి జెడ్పీహెచ్‌ఎస్ 91 శాతం, చింతలపాళెం 94 శాతం, బ్రాహ్మణక్రాక, 82 శాతం, చామదల 75 శాతం, సోమవరప్పాడు 81 శాతం ఉత్తీర్ణత సాధించాయి. బ్రాహ్మణక్రాకలోని శ్రీ విద్యానికేతన్ ప్రైవేట్ పాఠశాల విద్యార్థి పి. నిఖిల్‌కుమార్ 570 మార్కులు సాధించి మండల స్థాయిలో ఐదో స్థానంలో నిలిచారు.

తిమ్మారెడ్డిపల్లి టాప్



ఓ.మధుసూధన్



ఎ. శ్రీ తేజ



ఎ.హారిక

వరికుంటపాడు: మండలంలోని ఎనిమిది జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులు 90 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. పెద్దిరెడ్డిపల్లి, తిమ్మారెడ్డిపల్లి, కాకొల్లువారిపల్లె, వరికుంటపాడు పాఠశాలల్లో 90 శాతం పైబడి, జడదేవి, నార్త్ కొండాయపాళెం, విరువూరు, తూర్పు రొంపిదొడ్ల, పాఠశాలల్లో 80 శాతం పైబడి విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. తిమ్మారెడ్డిపల్లె జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి కే మధుసూదన్ (586), జి.శ్రీతేజ (568) మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలవగా, వరికుంటపాడు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని జి హారిక 566 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు.

మోడల్ స్కూల్ విద్యార్థులు టాపర్లు



పెరబత్తిన వీణాదరి



మేకలబోయిన మహేష్



వి. ప్రణీత



హర్షకేశవి



ఎస్‌కే రుబియా

కలిగిరి: స్థానిక ఏపీ మోడల్ స్కూల్ 10వ తరగతి విద్యార్థులు ప్రతిభ చూపించారు. పెరబత్తిన వీణాదరి (583), మేకలబోయిన మహేష్‌బాబు (575) ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచారు. కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం విద్యార్థిని వి. ప్రణీత (571), జె. విజయలక్ష్మి (568) ప్రథమ, ద్వితీయ స్థానం సాధించారు. కలిగిరి జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని ఎస్‌కే రూబీయ (569) ప్రథమ స్థానం సాధించింది. కలిగిరి పవిత్ర ఇంగ్లిష్ మీడియం స్కుల్ విద్యార్థిని హర్షకేశవి 584 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది.

11 హాస్టళ్లలో నూరు శాతం ఉత్తీర్ణత



హలీమా సాధియా

ఆత్మకూరు: జిల్లాలోని బీసీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించారని ఆత్మకూరు డివిజన్ ఏఎస్‌డబ్ల్యూఓ చల్లా శ్రీదేవి తెలిపారు. డివిజన్‌లోని 14 హాస్టళ్లలో 11 బీసీ హాస్టళ్ల విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించారన్నారు. ఆత్మకూరు బీసీ హాస్టల్ విద్యారిని (జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో చదివే) హలీమా సాధియా 586 మార్కులు సాధించి జిల్లా బీసీ హాస్టళ్లలో ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిన హలీమా సాధియాను జిల్లా బీసీ సంక్షేమ హాస్టళ్ల డీడీ వై వెంకటయ్య, ఏఎస్‌డబ్ల్యూఓ శ్రీదేవి అభినందించారు.

కార్పొరేట్‌కు దీటుగా పది ఫలితాలు

ఆత్మకూరు: పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఉత్తమ ఫలితాలు సాధించారు. ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 86 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్‌ఎం అనంత లక్ష్మీ తెలిపారు. ఆ పాఠశాల విద్యార్థిని పి సోని 586 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది. పాఠశాల విద్యార్థులు కె శ్రీకృష్ణ (565), ఎం షాలిని (557), కె భాణుశ్రీ (553) మార్కులతో టాపర్లుగా నిలిచారు. ప్రథమ స్థానంలో నిలిచిన పి సోనిని హెచ్‌ఎం, ఉపాధ్యాయులు అభినందించి మిఠాయిలు తినిపించారు. పట్టణంలోని ప్రగతి ఇంగ్లిష్ మీడియం పాఠశాల విద్యార్థిని ఎస్‌కే షమీహా 591 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచిందని, పాఠశాల విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ అమరావతి, డైరెక్టర్ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. శ్రీనివాస ఇంగ్లిష్ మీడియం పాఠశాల విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించారని, ఎస్‌కే అర్షియా సిద్దిక్ 581 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారని పాఠశాల నిర్వాహకులు గార్లపాటి సురేష్‌బాబు తెలిపారు.



సోనీని అభినందిస్తున్న హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

సర్కారు విద్యార్థుల సత్తా



అమరేశ్వరి

చేజర్ల: పదో తరగతి ఫలితాల్లో మండలంలోని విద్యార్థులు 94 శాతం ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ–2 డీసీ మస్తానయ్య తెలిపారు. నాగులవెలటూరు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి నూతేటి జ్యోష్ణప్రియ (590), నూతేటి అమరేశ్వరి (588), చేజర్ల జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని వి అభిరామ్ 578, మాముడూరు హైస్కూల్ విద్యార్థి కే మహిధర్ (572) మార్కులతో టాపర్లుగా నిలిచారు. నాగులవెలటూరు, మాము డూరు పాఠశాలలు నూరు శాతం ఫలితాలు సాధించారు.

పది ఫలితాల్లో సర్కార్ ప్రతిభ

సోమశిల: అనంతసాగరం మండలం రేవూరు జెడ్పీ హెచ్‌ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పీ దివ్య 576 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. బీసీ బాలికల వసతి గృహంలో ఉంటూ విద్యాభ్యాసం చేసిన దివ్య ప్రథమ స్థానంలో నిలవడంతో వసతి గృహ వార్డెన్ మల్లేశ్వరి అభినందనలు తెలిపారు.

సర్కారు బడుల సరస్వతీ పుత్రికలు

కొండాపురం: పదో తరగతి ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. మండలంలో గొట్టిగుండాల ఉన్నత పాఠశాల విద్యార్థిని కే సుష్మ (585), వీ లక్ష్మీ ప్రియ (584), మోడల్ స్కూల్ విద్యార్థిని డి. వాన్సిక (564), కేజీబీవీ విద్యార్థిని పి.సాయిపూర్ణిమ (564) మార్కులతో మండల స్థాయిలో టాపర్లుగా నిలిచారు. మండలంలో మొత్తం 361 మంది పరీక్షలు రాయగా 308 మంది పాస్ అయ్యారు.

మోడల్ పాఠశాల విద్యార్థిని టాపర్



రేణువర్షిత

అనుమసముద్రంపేట: మండలంలో ఏపీ మోడల్ పాఠశాల విద్యార్థిని రేణువర్షిత 589 మార్కులతో మండల స్థాయిలో టాపర్‌గా నిలిచింది. దూబగుంట, గుంపర్లపాడు, గుడిపాడు, ఏఎస్‌పేట, చిరమన, శ్రీకొలను, కావలియడవల్లి పాఠశాలల్లో 98 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ జ్యోతి తెలిపారు.

పదిలో 87 శాతం ఉత్తీర్ణత

మర్రిపాడు: పదో తరగతి పరీక్షల్లో మండలంలోని 12 ఉన్నత పాఠశాలలో 87 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. నందవరం ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థి మనోజ్ (577), పోలిరెడ్డిపల్లి జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని చందన (566), నందవరం జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థి తస్లీమా కౌసర్ (564), ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థి వెంకట ముఖేష్ (563), చుంచులూరు విద్యార్థిని జ్ఞాపిక (561) మార్కులతో వరుసగా మండల స్థాయిలో టాపర్లుగా నిలిచారు. ఎంఈఓలు నజీర్ బాషా, ధనలక్ష్మి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.